క్లుప్తంగా

ఎన్నికల కోడ్.. ఫ్లెక్సీల తొలగింపు



చారకొండ: ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో మంగళవారం మండల కేంద్రంతో పాటు జూపల్లి, తిమ్మాయిపల్లి, తుర్కలపల్లి తదితర గ్రామాల్లో పంచాయతీ అధికారులు, సిబ్బంది ఫ్లెక్సీలు, బ్యానర్లు పోస్టర్లను తొలగించారు. గోడలపై రాతలను చెరిపేశారు. పార్టీల జెండాలకు ముసుగులు వేశారు. ఈ సందర్భంగా కోడ్ అమల్లోకి రావడంతో ఎలాంటి రాజకీయ ప్రచార బ్యానర్లు, పోస్టర్లు ఏర్పాటు చేయొద్దని పంచాయతీ కార్యదర్శులు, అధికారులు సూచించారు. ఎవరైన ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

రిజర్వేషన్ తీరు సహేతుకం కాదు



కల్వకుర్తి రూరల్: మండలంలోని తర్నికల్ గ్రామ రిజర్వేషన్ సహేతుకంగా లేదని బీసీ, ఎస్సీ సంఘాల నాయకులు అన్నారు. మంగళవారం తర్నికల్‌లో బీసీ సంఘం నాయకుడు సురేష్ గౌడ్ మాట్లాడుతూ ఇప్పటివరకు సర్పంచ పదవి ఎస్సీ రిజర్వు కాలేదన్నారు. ప్రస్తుతం ఎంపీటీసీ జనరల్ మహిళ, సర్పంచ్ జనరల్ మహిళగా రిజర్వ్ అయిందన్నారు. ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాల్లో బీసీలకు కేటాయించాలన్నారు. సమావేశంలో రుక్మొద్దీన్, గోరటి శీను, వరకాల వెంకటరత్నం, రవి తదితరులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన విద్యార్థినులు

లింగాల: మండలంలోని సూరాపూర్‌కు చెందిన బంజార విద్యార్థినులు ఎంబీబీఎస్‌లో సీటు సాధించారు. రెండవ దఫా నిర్వహించిన నీట్ కౌన్సెలింగ్‌లో రామావత్ స్వప్న, ఆంగోతు కీర్తి వైద్య వృతికి సంబంధించిన కోర్సులో సీటు సాధించి ఆదర్శంగా నిలిచారు. ఇరువురు విద్యార్థినులను మంగళవారం గ్రామానికి చెందిన బంజారా సేవాలాల్ సంఘం నాయకులు, గ్రామస్తులు అభినందించారు.

దండోరా నియోజకవర్గ ఇన్‌చార్జిగా రాముడు

కొల్లాపూర్ రూరల్: దండోరా నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఎదుల రాముడు మాదిగను నియామకం అయినట్లు జిల్లా ఇన్‌చార్జి ఆడెపు నాగార్జున తెలిపారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన దండోరా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాదిగల హక్కుల సాధనకు అందరు ఏకం కావాలన్నారు. కార్యక్రమంలో దండోరా నాయకులు పాల్గొన్నారు.

వీరపాగ రాములు నియామకం

కొల్లాపూర్: ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా పెంట్లవెల్లి మండలం కొండూరు గ్రామానికి చెందిన వీరపాగ రాములు నియమితులయ్యారు. ఈమేరకు ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ ఆడెపు నాగార్జున మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

రేపు మాంసాహార విక్రయాలు నిషేధం

నాగర్‌కర్నూల్: మహాత్మాగాంధీ జయంతి అక్టోబర్ 2న మున్సిపల్ పరిధిలో మంసాహార విక్రయాలు చేయొద్దని మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

కాంగ్రెస్ జెండా దిమ్మె ధ్వంసంపై విచారణ



చారకొండ: మండలంలోని తిమ్మాయిపల్లిలో ప్రధాన రహదారి పక్కన సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కాంగ్రెస్ పార్టీ దిమ్మె ధ్వంసం చేసి పైపును విరగొట్టారు. ఈ ఘటనపై ఆ పార్టీ నాయకులు నాయిని జైపాల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు దీంతో మంగళవారం పోలీసులు మంగళవారం ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఎస్ఐ శంషోద్దీన్ విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



ఉప్పునుంతల కేదారేశ్వరాలయంలో..



పెద్దకొత్తపల్లిలో..



మన్ననూర్‌లో బొడ్డెమ్మ వేస్తున్న యువతులు

దుర్గాదేవిగా అలంకరణ

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. మంగళవారం 9వ రోజు అమ్మవారు వివిధ రూపాలలో దర్శనమిచ్చారు. భక్తులు ప్రత్యేక పూజలు చేసి తరించారు. జిల్లా కేంద్రంలోని కన్యకా పరమేశ్వరీ ఆలయంలో వాసవిమాత దుర్గాదేవిగా అలంకరించారు. కల్వకుర్తి వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో చండీ హోమం నిర్వహించారు. పెద్దకొత్తపల్లి, ఉప్పునుంతల, బిజినేపల్లి, తాడూరు, లింగాల, మన్ననూరులో అమ్మవారిని భక్తులు దర్శించుకొని నైవేద్యాలు సమర్పించారు. పలు మండపాల వద్ద అన్నదానం చేశారు.



కల్వకుర్తి ఆలయంలో చండీహోమం నిర్వహిస్తున్న భక్తులు

అమ్మవారికి ఎమ్మెల్యే పూజలు

అమ్రాబాద్: మండలంలోని ఎల్మపల్లిలో దుర్గామాతకు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సతీమణి డాక్టర్ అనురాధ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాత్రి అమ్రాబాద్ అమరేశ్వరాలయం వద్ద సీబీఎం ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాబతుకమ్మ పోటీలలో పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి, రెండో, మూడో బహుమతులు వరుసగా రూ.20 వేలు, రూ.10 వేలు, రూ.5 వేలు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరనారాయణగౌడ్, మాజీ వైస్‌ఎంపీపీ సంబుశోభ, రాజారాంగౌడ్, అమరేశ్వరాలయ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



ఎల్మపల్లిలో దుర్గాదేవి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు



తాడూరు మండలం గుంతకోడూర్‌లో..



కల్వకుర్తి దుర్గాదేవి రూపంలో వాసవీమాత



నాగర్‌కర్నూల్ దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు



లింగాలలో..



తాడూరు బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు



బిజినేపల్లి మండలం వట్టెంలో..

ఘనంగా బతుకమ్మ వేడుకలు



వెల్దండ: మండలంలోని ఆయా గ్రామాల్లో దసరా ఉత్సవాల్లో భాగంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది బతుకమ్మ ఆడి పాడారు. పాటలకు అనుగుణంగా చప్పట్లు కొడుతూ సందడి చేశారు. కార్యక్రమంలో డాక్టర్ సింధు, సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో విశ్వశాంతి మహా యజ్ఞం



తాడూరు: మండలంలోని భల్లాన్‌పల్లి గ్రామ సమీపంలో నారాయణస్వామి ఆలయంలో రెండు రోజుల పాటు విశ్వశాంతి మహా యజ్ఞం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మంగళవారం అఖండ రామ నామ సంకీర్తన కొనసాగింది. రామనామంతో భక్తులు భక్తి పారవశ్యంతో ఉప్పొంగి పోయారు. ఈ సందర్భంగా స్వామీజీ విశ్వశాంతి మహా యజ్ఞం యొక్క విశిష్టతను భక్తులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాసలుకు, స్వామీజీలు, దాతలు, భజన మండలి సభ్యులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ

కందనూలు: ఎస్సీఆర్టీ ఢిల్లీ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్న ప్రేయాస్–2025 అనే సైన్స్ ప్రాజెక్టులో భాగంగా తెలకపల్లి మండలం కార్వంగ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారని జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ రావు మంగళవారం ఒక ప్రకటలో తెలిపారు. 9వ తరగతి చదువుతున్న గోవిందు రాధిక, కుప్పే వెంకటేష్ అనే విద్యార్థులు ఫైనల్‌కు ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఫైనల్‌కు ఎంపికై న విద్యార్థులను డీఈఓ రమేష్‌కుమార్ తదితరులు అభినందించినట్లు వివరించారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

తెలకపల్లి: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మదనాపురంలో ఆయన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి రూ.1000 కోట్లు నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నామన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం గ్రామాలను పట్టించుకోలేదని విమర్శించారు. అంతకు ముందు గ్రామంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. మార్కెట్ చైర్మన్ రమణారావు, పీసీఎస్ వైస్ చైర్మన్ యాదయ్య, వంశవర్ధన్‌రావు, పర్వతాలు, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడలకు ప్రభుత్వం పెద్దపీట

కందనూలు: క్రీడలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో తిమ్మాజీపేట మండలం కొడవత్ తండాకు చెందిన విద్యార్థి స్వప్న జాతీయ స్థాయి రన్నింగ్‌లో పాల్గొని రెండు గోల్డ్ మెడల్స్ సాధించిన సందర్భంగా విద్యార్థిని ఎమ్మెల్యే సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో మండల్ ప్రెసిడెంట్ వెంకట్‌రామ్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ మాధవ్, బ్లాక్ కాంగ్రెస్ మల్లయ్య గౌడ్ పాల్గొన్నారు.



గోల్డ్‌మెడల్ సాధించిన స్వప్నను సన్మానిస్తున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

వరి పంట పరిశీలన

కొల్లాపూర్ రూరల్: మండలంలోని మొలచింతపల్లి, ముక్కిడిగుండం, గ్రామాలలో రైతులు సాగు చేసిన వరి పంటలను మండల వ్యవసాయ అధికారి చిన్న ఉస్సేన్ వ్యవసా విస్తరణ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పంటకు ఉల్లి కోడు, కాండము తొలిచే పురుగు ఆశించినట్లు గుర్తించారు. దీని నివారణకు కార్టఫ్ హైడ్రా క్లోరైడ్ 400 గ్రాములు స్ప్రే చేయాలన్నారు. సూక్ష్మ ధాతులోప నివారణకు ఆగ్రోమిన్ మాక్స్ 250 గ్రాములు, స్ప్రే చేయాలన్నారు. కార్యక్రమంలో అధికారులు మోహన్‌కుమార్, రైతులు చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలోకి కేఎల్ఐ నీరు



తిర్మలాపూర్‌లో వీధులలో పారుతున్న కేఎల్ఐ నీరు

ఉప్పునుంతల: మండలంలోని తిర్మలాపూర్ గ్రామంలోకి కేఎల్ఐ నీరు వస్తుండటంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలోని ఎస్సీ కాలనీమీదుగా పాఠశాల పక్క నుంచి నీరు పారుతుంది. దీంతో గ్రామంలోనీ వీధులు జాలువారడంతోపాటు పాఠశాల ఆవరణలో నీరు ఊరుతుంది. దాంతోపాటు పాఠశాల ప్రహరీలోని పాత భవనంలో తాత్కాలికంగా ఏర్పాటుచేసిన గ్రామ పంచాయతీ గదిలో నీరు ఊరుతుంది. కేఎల్ఐ నీటితోపాటు వర్షానికి వచ్చే వరదనీరు తోడై దిగువన ఉన్న పాఠశాలలోకి నీరు వెళ్తుంది. గ్రామం చుట్టూ ఉన్న పంట పొలాలు జాలువారి నీరు ఉబికివస్తుంది. దాంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇలాగే నీరు పారుతే ఇళ్లు కూలిపడే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామం సమీపం వరకు కేఎల్ఐ పిల్ల కాలువ తీసి వదిలేశారు. ప్రస్తుత పరిస్థితిలో నీటి వాడకంలేకపోవడంతో కాలువ వెంట వచ్చే నీరు చివర వరకు వచ్చి గ్రామంలోకి వస్తుంది. దాంతో ఇబ్బందికరపరిస్థితి ఏర్పడింది. కాలువను అదేవిధంగా దుందుబీ వాగు వరకు పొడిగిస్తే అధికంగా వచ్చే నీరు వాగులోకి పోతుందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులు స్పందించాలని వారు కోరుతున్నారు.



గ్రామ పంచాయతీ భవనంలోకి చేరిన నీరు

ఎస్సీలకు అవకాశం కల్పించాలి

కొల్లాపూర్ రూరల్: మండలంలోని మొలచింతపల్లిలో ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలకు ఎస్సీ రిజర్వేషన్ కేటాయించాలని గ్రామస్తులు మంగళవారం ఆర్డీఓ బన్సీలాల్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ ఎస్సీలు మాట్లాడుతూ గ్రామం ఏర్పాటు అయిన నాటి నుంచి నేటి వరకు ఎస్సీ రిజర్వేషన్ రాలేదన్నారు. గ్రామంలో 1800 ఓటర్లు ఉండగా అందులో ఎస్సీలు 400 ఓటర్లు ఉన్నారన్నారు. ప్రతి సారి బీసీ, ఎస్టీలకు కేటాయిస్తున్నారని ప్రస్తుతం ఎస్సీలకు ఆవకాశం కల్పించాలని కోరారు. లేని పక్షంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని వివరించారు.

సీఎస్సీ కేంద్రాలకు ఇవ్వాలి



తాడూరు: ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన ఆన్‌లైన్ సేవలను సీఎస్సీ కేంద్రాలకు ఇవ్వాలని టీసీవీడీఎస్ఎస్ నాగర్‌కర్నూల్ సంస్థ డైరెక్టర్ అశోక్‌గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామలక్ష్మయ్యలు డిమాండ్ చేశారు. మంగళవారం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో సీఎస్సీ కేంద్రాల ద్వారా తొమ్మిది సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన సేవలను ప్రజలకు అందిస్తునట్లు వివరించారు. వీఎల్‌ఈలు నరేష్, పరమేష్ కుమార్, జయవర్ధన్‌లు ఉన్నారు.

వేరుశనగ విత్తనాలు పంపిణీ



తెలకపల్లి: మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో రైతులకు ఉచితంగా వేరుశనగ విత్తనాలను మంగళవారం జిల్లా వ్యవసా సహాయ సంచాలకులు పూర్ణాచందర్‌రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్ ఎంఈఓఓఎస్ పథకంద్వారా వేరుశనగ విత్తనాలు అందజేసినట్లు పేర్కొన్నారు. రైతులు ఆధునిక పద్ధతులను అవలంబించిన అధిక దిగుబడులు సాధించాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, ఏఓ నర్మద, సీఈఓ ధర్మవీర్ రైతులు పాల్గొన్నారు.

దేశసేవ, ధర్మరక్షణే ఆర్‌ఎస్‌ఎస్ ధ్యేయం



వెల్దండలో ఆర్‌ఎస్‌ఎస్ వేడుకలకు హాజరైన స్వయం సేవకులు

కల్వకుర్తి రూరల్: దేశసేవ, ధర్మరక్షణే ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యమని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రచారక్ భాస్కరాచారి అన్నారు. మంగళవారం పట్టణంలో ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మాన్ని రక్షించేందుకు అందరు ఏకం కావాలన్నారు. అంతకు ముందు పూజ నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీధర్, స్వయం సేవలకులు పాల్గొన్నారు.

స్వయం సేవకులవి నిస్వార్థంగా సేవలు

పెద్దకొత్తపల్లి: ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు స్వయం సేవకులు స్వచ్ఛందంగా నిస్వార్థంగా సేవలు అందిస్తారని ఏబీవీపీ పాలమూరు, నల్గొండ జిల్లా సభాగ్ ప్రముఖ్ బీజాపూర్ ఖగేంద్రనాథ్ అన్నారు. మంగళవారం పీఎంఆర్ గార్డెన్‌లో ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. హైందవధర్మం ఎంతో గొప్పదన్నారు. నవీన్, కృష్ణారెడ్డి, శ్యామ్‌సుందర్, కిశోర్, రాజశేఖర్, లక్ష్మీనారాయణ, విజయభాస్కర్ శర్మ, రవీందర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, మహేష్, నర్సింహ్మాచారి, బాలమల్లయ్య, తిరుపతయ్య, రామ్‌మల్లయ్య, శ్రీధర్; శేఖర్, మార్కేండయ పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరణ

వెల్దండ: మండల కేంద్రంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శత జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఆర్‌ఎస్‌ఎస్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. నాయకులు చిందం కృష్ణయ్య, విజేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, జంగయ్య, దేవేందర్, ఉమేష్, రామకృష్ణ, పాండు, తదితరులు ఉన్నారు.

ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాలు

చారకొండ: వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యమని ఆర్‌ఎస్‌ఎస్ పాలమూర్ విభాగ్ శారీరక్ ప్రముఖ్ శ్రీబోగరాజు రాము అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ ఖండ, చారకొండ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో చౌదర్లరాజ్ కుమార్, వెల్దండ ఖండ కార్యవాహ, పసుల మనోహర్ రెడ్డి, రవింద్రాచారి, ఏలే వెంకటేస్, నిరంజన్, కేశమోని హరికృష్ణ, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.



కల్వకుర్తిలో..



చారకొండలో..



పెద్దకొత్తపల్లిలో..

ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు

అచ్చంపేట రూరల్: ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని అచ్చంపేట ఆర్టీసీ డీఎం మురళీదుర్గాప్రసాద్ అన్నారు. మంగళవారం అచ్చంపేట ఆర్టీసీ డిపోలో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు జేఆర్ రెడ్డి, తిరుపతయ్య పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ జేఆర్‌రెడ్డి ఆర్టీసీ లాభాల బాటలో నడిచేందుకు వారు ఎంతో కృషి చేశారన్నారు. స్థానికంగా ఉంటూ అయా గ్రామాలకు రవాణా సౌకర్యం కోసం కృషి చేశారన్నారు. ఆర్టీసీలో జేఆర్‌రెడ్డి ఎన్నో సేవలు అందించారన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు, కుటుంబ సభ్యులు జంబుల వెంకట్ రెడ్డి, కర్నాటి రాంరెడ్డి, నవీన్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, గౌతమ్‌రెడ్డి, హనుమంత్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, అశోక్ రెడ్డి, పద్మమ్మ, స్వరాజ్యలక్ష్మి, హిమబిందు, మౌనిక, హిమవర్ష పాల్గొన్నారు.



జేఆర్‌రెడ్డిని సన్మానిస్తున్న కుటుంబ సభ్యులు